ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ]
Total No. of Questions : 26 ]

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
[ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 258-L (NS)**
**Code No. : 258-L (NS)**

# ಡಿ.ಇಡಿ. ದ್ವಿತೀಯ ವರ್ಷ
# D.Ed. SECOND YEAR
# ಕಲಿಕೆಯನ್ನು ಅನುಕೂಲಿಸುವುದು — ವಿಜ್ಞಾನ
## (ಐಚ್ಛಿಕ ವಿಷಯ)
# FACILITATING LEARNING — SCIENCE
## ( OPTIONAL )

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)
(Telugu Version)

**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**
**(New Syllabus)**

ದಿನಾಂಕ : 22. 05. 2019 ]
Date : 22. 05. 2019 ]
ಸಮಯ : ಮಧ್ಯಾಹ್ನ 2.00 ರಿಂದ 5.00 ರವರೆಗೆ ]
Time : 2.00 P.M. to 5.00 P.M. ]

[ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
[ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము – I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. సూర్యగ్రహణం ఏర్పడటానికి కారణం
   (A) సూర్యుడికి ఆపద రావటం
   (B) సూర్యుడు, భూమిల నడుమ చంద్రుడు వచ్చి ఈ ముగ్గురు ఒకే సరళరేఖలో ఉండటం
   (C) సూర్యుడు, చంద్రుడు నడుమ భూమి వచ్చి ఈ ముగ్గురు ఒకే సరళరేఖలో ఉండటం
   (D) సూర్యుడు, చంద్రుడు మరియు భూమి తమ చలనాన్ని ఆపివేయుట

2. వస్తువు ఘన స్థితి నుండి ద్రవరూపానికి మారే ప్రక్రియ ఇది
   (A) గడ్డకట్టుట
   (B) మరుగుట
   (C) కరగుట
   (D) ఆవిరగుట

3. ప్రయత్న దోష విధానంద్వారా కొత్త విషయాలు కనుగొనుటకు అనువు కలిగించు పద్ధతి
   (A) స్వయం అన్వేషణా పద్ధతి (B) సమూహ చర్చా పద్ధతి
   (C) అనుగమన పద్ధతి (D) మార్గదర్శిత అన్వేషణా పద్ధతి

4. ఒక పరికల్పన నిర్ణీత రూపుదాల్చుటకు
   (A) దాని లక్షణాలన్నిటిని గుర్తించి సామాన్యీకరించాలి
   (B) దాని రెండు ప్రముఖ లక్షణాలను గుర్తించాలి
   (C) ఎంచుకున్న ఉదాహరణల లక్షణాలలో కొన్ని తేడాలుండవచ్చును
   (D) ఉదాహరణలు పరిక్షించాల్సిన అవసరంలేదు

5. పచ్చిని సస్యాలు కిరణజన్య సంయోగక్రియలో విడుదల చేయు వాయువు
   (A) నత్రజని (B) కార్బన్ డైఆక్సైడ్
   (C) హైడ్రోజన్ (D) ఆక్సిజన్

6. 'నీటి సంరక్షణ' అనుపాఠం బోధించునపుడు సందర్శించాల్సిన స్థలం
   (A) జలవిద్యుత్ కేంద్రం (B) జలాశయం
   (C) నీటి సంస్కరణా కేంద్రం (D) సరోవరం

7. ఐచ్ఛికాల సమూహం, ప్రశ్న కాండంగల లక్ష్యాత్మక ప్రశ్నారూపం
   (A) జతచేసి రాయుట (B) బహుళైన్నిక
   (C) ఖాళీస్థలాలు నింపుట (D) ఒక వాక్యాంలో జవాబు రాయుట

8. అతి దూరంలోని వస్తువులను చూచుటకు ఉపయోగించెడి సాధనం
   (A) భూతద్దం (B) కెమెరా
   (C) సూక్ష్మదర్శిని (మైక్రోస్కోప్) (D) దూరదర్శకం (టెలిస్కోప్)

9. విద్యార్థులు తమ స్వీయ మూల్యాంకనానికి ఉపయోగింపదగు సాధనం
   (A) ఘటక పరీక్ష (B) వర్క్‌షీట్
   (C) రేటింగ్ స్కేల్ (D) K.W.L. గ్రిడ్

10. విజ్ఞాన ఉపాధ్యాయులు తమ తరగతి సమస్యలకు స్వయంగా తామే పరిష్కారం కనుగొనుటకు చేకొను పరిశోధన
    (A) చర్యాత్మక పరిశోధన ( Action research )
    (B) ప్రాథమిక పరిశోధన
    (C) వైజ్ఞానిక పరిశోధన
    (D) సాంకేతిక పరిశోధన

## భాగము – II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. ఏవేని రెండు క్షేత్రాలకు సంబంధించి విజ్ఞానం మరియు సాంకేతికతల సేవలను తెల్పండి.
12. 'వీక్షించుట' ఈ ప్రక్రియా నైపుణ్యాన్ని పెంపొందించుటలో దృష్టిలోవుంచుకోవాల్సిన నాలుగు అంశాలను తెల్పండి.
13. విజ్ఞాన బోధనయొక్క అభ్యసనా విధానమైన క్షేత్ర సందర్శనంలో ఉపాధ్యాయుల పాత్ర ఏమిటి ?
14. జోయ్స్ వెల్‌గారి ప్రకారంగా విజ్ఞాన బోధనా నమూనాల నాలుగు వలయాలను పేర్కొనండి
15. విజ్ఞానాన్ని అభ్యసించుటలో విచారణా తర్ఫీదు విధానంయొక్క అనుకూలాలేమిటి ?
16. ఒక ఉత్తమ అభ్యసనా వనరును ఎంపిక చేసుకునేటప్పుడు గమనించాల్సిన నాలుగు లక్షణాలను తెల్పండి
17. దృష్టిలోపంగల విద్యార్థులకు విజ్ఞాన తరగతిలో కలుపుగోలు అభ్యసనా పరిసరాన్ని ఎలా ఏర్పాటుచేయగలవు ?
18. గుంపు చర్చా విధానంవలన విద్యార్థులకు చేకూరెడి ఏవేని నాలుగు ప్రయోజనాలను రాయండి.

## భాగము – III

కింది ప్రతి ప్రశ్నకు పర్యాయ ప్రశ్న ఇవ్వడమైనది వాటిలో **(a)** లేదా **(b)** లలో ఒకదానికి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) పరిణామకారియైన విజ్ఞాన బోధనద్వారా విద్యార్థులలో పెంపొందింపదగు ఏవేని ఐదు విలువలను స్పష్టీకరించండి.

*లేదా*

b) "విజ్ఞానం మరియు సాంకేతికత సమాజ ప్రగతికి దోహదపడును" ఈ నిర్వచనాన్ని సమర్థించండి.

20. a) 'వస్తువు మూడుటకు గాలి అవసరం' ఈ ప్రయోగాన్ని తరగతిలో మీరెలా రూపించగలరు ? దేనిద్వారా విద్యార్థులలో పెంపొందింపదగు ప్రక్రియా నైపుణ్యాలను తెల్పండి.

*లేదా*

b) మీకివ్వబడిన ద్రావణంలో 'గ్లూకోస్' ఉండాటాన్ని పరీక్షించుటకు ప్రయోగాన్ని ఎలా ఏర్పాటుచేయగలరు ?

21. a) 5E బోధనా విధానాంతో ఏదేని ఒక విజ్ఞాన పాఠానికి పాఠ్యపథకం తయారుచేయండి.

*లేదా*

b) విజ్ఞాన ఉపాధ్యాయుడిగా విజ్ఞాన అభ్యసనలో పిల్లల వైవిధ్యమయ అవసరాలను మీరెలా సమకూర్చగలరు ?

22. a) జాతీయ పాఠ్యక్రమ చట్రం ( NCF ) 2005 ప్రకారంగా, ప్రాథమిక పాఠశాలల్లో విజ్ఞానం బోధించెడి గమ్యం మరియు లక్ష్యాలు పట్టీచేయండి.

*లేదా*

b) మార్గదర్శిత అన్వేషణా పద్ధతియొక్క ప్రముఖ లక్షణాలను పట్టీచేయండి. ఈ విధానంలో ఉపాధ్యాయుల పాత్రను వివరించండి.

23. a) కింది వాటిలో ఏదేని ఒక పాఠ్యాంశాన్ని బోధించడానికి మీరెటువంటి బోధనా వనరులను ఉపయోగించెదరో క్లుప్తంగా వివరించండి.

i) జీవ నిర్జీవులు

ii) చలన విధములు

*లేదా*

b) విజ్ఞాన అధ్యాపకుడిగా ప్రాథమికోన్నత పాఠశాల విజ్ఞాన పాఠ్యపుస్తకాన్ని మీరే పద్ధతి ద్వారా విశ్లేషించగలరు.

24. a) రిచర్డ్ సచ్‌మన్‌గారి విచారణా తర్ఫీదు విధానంయొక్క ఐదు దశలను సంక్షిప్తంగా వివరించండి.

*లేదా*

b) విజ్ఞాన బోధనలో స్వీయం అన్వేషణా అభ్యసన విధానపు ఉద్దేశాలు మరియుదాని హద్దులను రాయండి.

25. a) 'కాన్సెప్ట్ మ్యాప్' (పరికల్పనా చిత్రం) అనగానేమి ? మీరు ఎంచుకునే ఒక పాఠానికి ఈ 'కాన్సెప్ట్ మ్యాప్' తయారు చేయండి.

*లేదా*

b) జతచేసిరాసెడి లక్ష్యాత్మక ప్రశ్నా విధానపు లక్షణాలను రాసి, మీకిష్టమైన ఒక విజ్ఞాన విషయానికి సంబంధించి ఆరు అంశాలుగల 'జతచేసిరాయండి' ప్రశ్నను తయారుచేయండి.

26. a) నిరంతర మరియు సమగ్ర మూల్యాంకనం అనగానేమి ? ఇది విద్యార్థుల అభ్యసనను మెరుగుపరచడానికి ఎలా ఉపయోగపడును ?

*లేదా*

b) విద్యార్థియొక్క విజ్ఞాన అభ్యసనా ప్రగతికి నివేదిక తయారు చేయునపుడు ఉపయోగించుకోదగు పరిమాణాలను తెల్పండి.